www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 9 నవంబర్ 2022
5
వైఎస్‌ఆర్



అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - కడప

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని డిప్యూటీ సిఎం ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం నగరంలోని 36వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఎస్.కె. సల్మాన్ బాషా, ఇన్‌చార్జ్ ఎస్ కె రఫీ ఆధ్వర్యంలో ఆగాడి వీధి సచివాలయం-1 పరిధిలోని సాయి పేట, ఆల్మాస్‌నగర్‌లోని పలు ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటికి తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, ఇఇ వేణుగోపాల్, వైసిపి నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, రమణ, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమలాపురం హైవే బ్రిడ్జి పనులకు కసరత్తు



కమలాపురం అప్రోచ్ రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు (ఫైల్‌ఫోటో)

రూ.69 కోట్ల ప్రతిపాదనలకు ఆమోదం
ఆర్‌ఆర్‌ఆర్ కంపెనీ టెండర్ కైవసం
2024 డిసెంబర్ నాటికి అందుబాటులోకి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఎట్టకేలకు కమలాపురం-ముద్దనూరు మీదుగా తాడిపత్రికి వెళ్లే ఎన్‌హెచ్-716 రహదారి నిర్మాణ పనులకు మోక్షం లభించింది. 2019 నవంబర్ 11న సంభవించిన వరద తాకిడికి వల్లూరు-కమలాపురం మధ్య గల ఎన్‌హెచ్-716 జాతీయ రహదారి బ్రిడ్జి భీకరంగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. కడప-కమలాపురం పట్టణాలకు రోజుల తరబడి రాకపోకలు స్తంభించిన సంగతి తెలిసిందే. ఫలితంగా కడప నుంచి తాడిపత్రి, అనంతపురం పట్టణ ప్రాంతాలకు రాకపోకలు స్తంభించడంతో తీవ్రఇబ్బందులు ఎదురైన సంగతి తెలిసిందే. పెద్దఎత్తున వెల్లువెత్తిన విమర్శల నేపథ్యంలో ఎన్‌హెచ్ జిల్లా ఇంజినీరింగ్ యంత్రాంగం సర్వే నిర్వహించింది. సుమారు 650 మీటర్ల వ్యాసార్థం, 4.5 మీటర్ల ఎత్తు, 14 మీటర్ల విడ్త్‌తో కూడిన ఎన్‌హెచ్-716 బ్రిడ్జి పునరుద్ధరణ పనులకు రూ.69 కోట్లు అవసరమని ప్రతిపాదనలు అందజేసింది. సుమారు ఏడాదిన్నర అనంతరం కేంద్ర ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణ, పునరుద్ధరణ పనుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. 2021 నవంబర్ 19న టెండర్ల నిర్వహణకు అనుమతి ఇచ్చింది. ఎన్‌హెచ్-716 జిల్లా ఇంజినీరింగ్ యంత్రాంగం టెండర్లు పిలిచింది. సదరు టెండర్లలో దేశంలోని నాలుగు ప్రధాన రహదారి నిర్మాణ కంపెనీలు పోటీ పడిన సంగతి తెలిసిందే. ఆర్‌ఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కాంట్రాక్టు కంపెనీ 21 శాతం లెస్‌తో రూ.69 కోట్ల కాంట్రాక్టు పనులను రూ.54 కోట్లకు దక్కించుకుంది. జిల్లా ఇంజినీరింగ్ యంత్రాంగం సదరు కాంట్రాక్టు కంపెనీతో అగ్రిమెంట్ కుదుర్చుకోవాల్సి ఉంది. అగ్రిమెంట్ కుదిరిన వెంటనే ఎన్‌హెచ్- 716 బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయనున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు పేర్కొనడం గమనార్హం. ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరు నాటికి అగ్రిమెంట్ కుదుర్చుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అనంతరం 18 నెలల నుంచి సుమారు రెండేళ్ల వ్యవధిలో బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. దీని గురించి సంబంధిత జిల్లా నేషనల్ హైవేస్ ఇంజినీరింగ్ అధికారుల దగ్గర ప్రస్తావిస్తే అగ్రిమెంట్ వివరాలు తెలిస్తేనే బ్రిడ్జి డిజైనింగ్ తదితర ప్రమాణాలతో కూడిన పూర్తి స్థాయి వివరాలు తెలపడానికి అవకాశం ఉంటుందని, ఏదేమైనా సాధ్యమైన మేరకు తక్కువ సమయంలోనే బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేయడం గమనార్హం.

'ఆకాంక్ష' లక్ష్య సాధనకు కృషి : కేంద్ర మంత్రి

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనకు కృషి చేయాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి ఎ. నారాయణ స్వామి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన నిర్వహించిన ఆకాంక్ష జిల్లా సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా, రాజ్యసభ సభ్యులు సి.ఎం. రమేష్ నాయుడు, లోక్ సభ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా ఎస్పి అన్బు రాజన్, జెసి సి.ఎం. సాయికాంత్‌వర్మ, కడప నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ రెండేళ్ల పాటు కోవిడ్‌తో పాటు వర్షాలు, వరదలు లాంటి ప్రకృతి విపత్తులను సైతం అధిగమించి వైఎస్‌ఆర్ జిల్లా ఆకాంక్ష జిల్లాల లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆశయ సాధన దిశగా వైఎస్‌ఆర్ జిల్లాలో అభివృద్ధి సంతృప్తికరంగా సాగడం సంతోషకరమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు జాతీయ స్థాయిలో మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ముఖ్యంగా నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న వైద్యశాలల అభివృద్ధి, పేదలందరికీ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆకాంక్ష జిల్లాల అభివృద్ధి లక్ష్య సాధనలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతినెలా జిల్లాలో పురోగతిపై సమీక్షా సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ 2018లో "నీతి ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన ఆకాంక్ష జిల్లాల్లో భాగంగా వైఎస్‌ఆర్ జిల్లాలో ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడంలో పురోగమనం సాధించామని చెప్పారు. అన్ని ప్రాధాన్యతా రంగ అంశాల్లోనూ సెప్టెంబరు 2022 నాటికి వైఎస్‌ఆర్ జిల్లా పురోగతిలో జాతీయ స్థాయిలో 72 పాయింట్లు సాధించి 1వ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్‌ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా శాఖల అధికారులు జయప్రకాష్, నాగేశ్వరరావు, డాక్టర్ నాగరాజు, దేవరాజు, ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్, ఐసిడిఎస్, పీడీలు కృష్ణయ్య, రాణి, డిపిఒ, జడ్‌పి సిఇఒ ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి బ్యాంకింగ్, అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు. **సాంకేతిక విద్యకు ప్రాధాన్యం** : నేటితరం విద్యార్థులు సాంకేతిక విద్యా విధానానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎంచుకున్న రంగంలో ప్రావీణ్యం చూపించాలని కేంద్ర మంత్రి నారాయణస్వామి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల చెమ్ముమియపేటలో కేంద్ర మంత్రి జిల్లా పర్యటనలో భాగంగా పాఠశాలను తనిఖీ చేశారు. కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఆయనకు స్వాగతం పలికారు. స్కౌట్ విద్యార్థులు గౌరవ వందనం చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న విద్యా విధానాలకు సంబంధించి స్టాల్స్‌ను పర్యవేక్షించారు. అనంతరం విద్యార్థులతో మమేకమై కేంద్ర విద్యా విధానంలో అమలు చేస్తున్న పథకాలను వారి ద్వారా తెలుసుకొని వాటి ఆవశ్యకతను వివరించారు. ఆయన వెంట డిఇఒ చెప్పలి దేవరాజు, సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి అంబవరం ప్రభాకర్ రెడ్డి, ఎంఇఒ పాలెం నారాయణ, పాఠశాల హెచ్‌ఎం మేరీ, విజయలక్ష్మి, నాగమణి కుమారీ, కృష్ణ, రాజు పాల్గొన్నారు.



విద్యార్థినితో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి నారాయణస్వామి

'జెజెఎం' అమలు తీరుపై మంత్రి ఆగ్రహం

పెండ్లిమర్రి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న జల్ జీవన్ మిషన్ పథకం గ్రామాలలో పటిష్టంగా అమలు చేయకపోవడంపై కేంద్రమంత్రి నారాయణస్వామి జిల్లా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి మండలంలోని పగడాలపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా గృహాలకు, పాఠశాలలకు మంచినీటి అందించాలని ఉండగా అమలు చేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. గ్రామస్తులు ఆయనకు పలు సమస్యలపై విన్నవించారు. సమైక్య నగర్‌లో మూడు వంటలు ఉన్నాయని వర్షాకాలం వస్తే చాలా ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. కనీసం తమకు బిల్డింగులు కూడా మంజూరు చేయడం లేదని వాపోయారు. సమస్యలు మంత్రి దృష్టికి రావడంతో వెంటనే కెనాలను పూర్తిచేసి గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులు కేంద్రమంత్రి నారాయణస్వామి ఆదేశించారు. ఆయన వెంట జెసి, కమిషనర్, డిఎస్‌పి, తహశీల్దార్ ఉదయ్ భాస్కర్‌రాజు, ఎంపిడిఒ అల్తాఫ్ హుసేన్, ఎస్క్మి రాజరాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ గంగిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలు అరెస్టు

- రూ.1.58 కోట్ల విలువైన సెల్‌ఫోన్లు, వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి - కడప అర్బన్

బ్లూ డార్ట్ డెలివరీ కంపెనీ చెందిన కంటైనర్ లారీ నుంచి భారీ మొత్తంలో మొబైల్ ఫోన్స్, ల్యాప్‌టాప్స్ చోరీ చేసిన ఇద్దరు అంతర్రాష్ట్ర ఘరానా నేరస్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్‌పి అన్బురాజన్ పేర్కొన్నారు. వారి వద్ద నుంచి ఒక కోటి 58 లక్షల 14 వేల 789 రూపాయల విలువైన మొబైల్ ఫోన్స్, ల్యాప్ టాప్స్ వాహనాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మంగళవారం పోలీస్ పెన్నార్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్స్ చోరీకి సంబంధించి బ్లూ డార్ట్ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ సీనియర్ సెక్యూరిటీ ఎగ్జిక్యూటివ్ శివప్రసాద్ రెడ్డి చిన్నచౌక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని చెప్పారు. కేసును విచారిస్తున్ననేపథ్యలో హర్యానా రాష్ట్రం బిలాస్పూర్ నుంచి చెన్నైకి అక్టోబర్ 19 లారీ కంటైనర్ లారీ బయలు దేరిందని చెప్పారు. మార్గ మధ్యలో దువ్వూరు మండలం గుడిపాడు గ్రామ సమీపంలో ఆగి ఉన్న కంటై నర్ లారీ తాళాలను నిందితులు పగలగొట్టి మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్‌లు, విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను దొంగిలించుకుని పారిపోయినట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ ఫుటేజ్ ను గుర్తించి నిందితులను పోలీసులు పట్టుకున్నారని చెప్పారు. ఈ కేసులో అంతర్రాష్ట్ర నేరస్తులైన బెంగళూరు రాచనహళ్లి చెందిన సల్మాన్ మన్సూర్ అహ్మద్‌తో పాటు మహమ్మద్, రెహమాన్ షరీఫ్ నేరస్తుని అరెస్టు చేయగా మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు చెప్పారు. అరెస్ట్ చేసిన వీరి వద్ద నుంచి 1,557 రెడ్మీ మొబైల్ ఫోన్లు, మూడు ఆపిల్ ఐ ఫోన్లు, ఐదు ల్యాప్ టాప్‌లు, 193 ఇయర్ ఫోన్ బ్లూటూత్ లు, ఒక ఆడి, ఇన్నోవా వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసును ఛేదించడంలో కృషి చేసిన డిఎస్‌పి వెంకటశివారెడ్డి, చిన్నచౌక్ అశోక్‌రెడ్డితోపాటు పోలీసులను ఎస్పీ ప్రత్యేకంగా రివార్డులతో అభినందించారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి అన్బురాజన్



ఆర్‌డి కోటేశ్వరమ్మకు వినతి పత్రం అందజేస్తున్న ఎన్‌జిఒ నాయకులు

143 జిఒతో ఉద్యోగులకు నష్టం

ప్రజాశక్తి - కడప అర్బన్

వైద్య ఆరోగ్యశాఖలో విడుదల చేసిన జీవో నంబర్ 143 వల్ల ఉద్యోగులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, కర్నూలు జిల్లా అధ్యక్షులు సి.హెచ్. వెంగల్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, దస్తగిరిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వరమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పురుషుల సూపర్‌వైజర్లను ఆరోగ్య విస్తరణ అధికారులుగా ఉద్యోగోన్నతులు కల్పించిన అనంతరం రీడిప్లా మ్యాంట్ చేయాలని కోరారు. ఎపిఎన్‌జిఒల అసోసియేషన్ అఫీసు బేరర్లకు ప్రాధాన్యత కల్పించాలని చెప్పారు. కేడర్ సీనియారిటీ పరిపణలో తీసుకో వాల న్నారు. సిహెచ్‌ఒలకు రాష్ట్ర స్థాయిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని పేర్కొ న్నారు. జీవో ద్వారా మిగిలిన సిబ్బందిని ఏక్కడ సర్దుబాటు చేస్తారో చెప్పాల న్నారు. మలేరియా విభాగంలో ప్రతి సబ్ యూనిట్ పరిధిలో మరో సబ్ యూనిట్ అధికారిని పోస్ట్ మంజూరు చేయాలని తెలిపారు. అర్బన్ ఆరోగ్య కేంద్రంలో మిగులు సిబ్బందిని నియమించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహ అధ్య క్షులు టి. తిమ్మారెడ్డి, నిత్యపూజయ్య, బాలపుల్లయ్య, రాయచోటి అధ్య క్షులు ఎం.వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శి డి.వెంకటేశ్వరరెడ్డి, ఎన్‌జిఒ నాయకులు ఆర్. జయచంద్ర, బి. దేవేంద్ర, శివారెడ్డి, వెంకటేష్, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఆర్‌ఐని సరెండర్ చేయాలి

ప్రజాశక్తి-పోరుమామిళ్ల రూరల్

బద్వేల్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్‌ఐ సిద్దేశ్వరయ్యను వెంటనే కలెక్టర్ ఆఫీస్‌కు డిఆర్‌ఒకు సరెండర్ చేయాలి అని మానవ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలో పనిచేసిన కాలంలో ఆయన భారీగా అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. గ్రామ కంఠంలో అక్రమంగా రూ. 50 లక్షలతో ఇల్లు నిర్మించుకుని కొన్ని వందల మందని మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు. ఆయన పైన వచ్చిన అభియోగాలను దృష్టిలో పెట్టుకొని అప్పటి కలెక్టర్ దూరంగా బదిలీ చేశారన్నారు. తిరిగి ఆయన్ను బద్వేల్ ఆర్‌డిఒ కార్యాలయంలో నియమించారన్నారు. ఇలాంటి వారు పేదలకు తీవ్రంగా అన్యా యం చేయడానికి యత్నిస్తారని, వెంటనే కలెక్టరేట్‌కు సరెండర్ చేయాలని కోరారు.

ఇంటి వద్దకే మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-కాశినాయన

గ్రామాల్లో పేదలకు వారి ఇంటి వద్దకే మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లీనిక్ విధానాన్ని ప్రవేశ పెట్టిందని మండల వైద్యాధికారి స్రవంతి పేర్కొన్నారు. మంగళవారం సావిశెట్టిపల్ల పంచాయతీలో హెల్త్ వెల్నెస్ కేంద్రంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం నుండి గ్రామంలో తిరిగి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, ఆరోగ్య విస్తరణ అధికారులు శ్రీనివాసులు రెడ్డి, సుబ్బరాయుడు, ఆరోగ్య పర్యవేక్షకులు బాలయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **పోరుమామిళ్లలో..** ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా పోరుమామిళ్ల సచివాలయం-1, హెల్త్ వెల్నెన్ కేంద్రంలో మంగళవారం డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ప్రజలకు షుగర్, బిపి, టీబీ, డెంగీ, మలేరియా, పెరాలసిస్, గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు.అబ్జర్వర్ స్వామి రంగయ్య, ఎఎన్‌ఎం చామంతి, శ్రీనాథ్, చెన్నయ్య, ఆశా వర్కర్లు ఆదిలక్ష్మి, వెంకట లక్ష్మమ్మ, రమాదేవి, సత్య నారాయణమ్మ, పాల్గొన్నారు..

బదిలీల జిఒ విడుదల చేయాలి : యుటిఎఫ్

కడప అర్బన్ : ఈ విద్యా సంవత్సరం మేలో బదిలీలు పూర్తి చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు నిర్వహించకపోవడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి మహేష్ బాబు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి, అధికారులు బదిలీలపై రోజుకో ప్రకటన చేస్తూ ఉపాధ్యాయులను అయోమయంలోకి నెట్టి వేస్తున్నారని పేర్కొన్నారు. ఇంతకు బదిలీలు ఉన్నాయా లేవా అనేది స్పష్టమైన ప్రకటన ఇవ్వటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెలిపారు. ప్రభుత్వం అక్రమ బదిలీలు చేస్తే ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి బదిలీల జీవోను విడుదల చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్నూరు అక్బర్

దూదేకులకు ఎస్‌సి రిజర్వేషన్ కల్పించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

దూదేకులకు ఎస్‌సి రిజర్వేషన్ కల్పించాలని దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు సత్తార్ సాహెబ్, దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్నూరు అక్బర్ డిమాండ్ చేశారు. మంగళవారం బిసి భవన్‌లో నిర్వహించిన సమావేశానికి దూదేకుల, కటిక, దళిత క్రిస్టియన్లు, బిసి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్తార్ సాహెబ్, మన్నూర్ అక్బర్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచే దూదేకులకు రిజరేష్వన్లు ఉన్నాయని పేర్కొన్నారు. స్వతంత్ర్య అనంతరం 1950లో రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు రిజర్వేషన్లు తొలగించారని తెలిపారు. రాజ్యాంగ విరుద్ధమైన రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దుచేసి తిరిగి ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మహమ్మద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదర్ బాష, నాయకులు పెద్దన్న, సుంకేసుల బాదుల్లా, చెంద్రాయుడు, ఫక్రుద్దీన్, నజీర్, హుస్సేన్, అజంతుల్లా, మస్తాన్, నూర్ బాషా, లింగ మూర్తి, కార్పొరేటర్ ఆరిఫ్, కటిక, దళిత, బీసీ, ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

265 పరుగుల తేడాతో చిత్తూరు జట్టు విజయం

కడప : కర్నూలు జట్టుపై 265 పరుగుల తేడాతో చిత్తూరు జట్టు ఘన విజయం సాధించింది. కెఒఆర్‌ఎం క్రికెట్ మైదానంలో నిర్వహించిన మ్యాచ్‌లలో మొదటి ఇన్నింగ్స్ లో చిత్తూరు జట్టు 481 పరుగులకు డిక్లేర్ చేసింది. కర్నూలు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 42.5 ఓవర్లలో 108 పరుగులకు ఆల్ అవుట్ అయింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 4.4 ఓవర్లలో రెండు వికెట్లు నష్టానికి 21 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. అనంతరం రెండో విన్నింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు 22.3 ఓవర్లలో 129 పరుగులకు ఆల్ అవుట్ అయి ఓటమి చెందింది. ఆ జట్టులో ని యజ్ఞేశ్వర 51 పరుగులు చేశాడు. చిత్తూరు జట్టులోని సూర్య చరణ్ 4, వర్షిత్ రెడ్డి 3, దీపన్ సాయినాథ్ 3 వికెట్లు తీసుకున్నారు.

రాద్ధాంతం సరికాదు

కడప : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు రాష్ట్రంలో జరిగే ప్రతి చిన్న విషయాన్నీ ప్రభుత్వానికి అంటగట్టి రాద్ధాంతం చేయడం సరికాదని వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడైనా వ్యక్తిగత కక్షలతో కొట్టుకున్నా, భూ వివాదాలు జరిగినా అవన్నీ ప్రభుత్వంపై నెట్టేసి రాద్ధాంతం చేయడం ప్రతిపక్షాలకు అలవాటుగా మారిపోయిందన్నారు. ఇవన్నీ ప్రభుత్వమే చేస్తున్నట్లుగా వారు మాట్లాడడం సరికాదు అన్నారు. రోడ్ల విస్తరణ పేరుతో గుడులు, బడులు, విగ్రహాలను టిడిపి ప్రభుత్వంలో కూల్చివేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు మైండ్ సెట్ మారాలని తెలిపారు.

ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి : విసి

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని డాక్టర్ వైఎస్‌ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఇన్‌ఛార్జి విసి సూర్య కళావతి అన్నారు. మంగళవారం యూనివర్సిటీలో ర్యాగింగ్ పర్యవసానాలను తెలియజేసే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్ ఆర్‌ఎఫ్‌యు క్యాంపస్‌ను ర్యాగింగ్ రహితంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. సీనియర్ విద్యార్థులు జూని యర్ విద్యార్థులతో స్నేహ పూర్వ కంగా మెలగాలన్నారు. ర్యాగింగ్ కు పాల్పడి విద్యార్థులు తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ ఇ.సి. సురేంద్రనాథ్‌రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపరిం టెండెంట్ పవన్‌కుమార్‌రెడ్డి, యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-కలసపాడు

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో పనిచేస్తున్న వార్డెన్ సక్రమంగా విధులకు హజరు కావడం లేదని, వెంటనే జిల్లా అధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు వీరపోగు రవి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన వసతి గృహాన్ని సందర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ హాస్టల్‌లో 80 మంది విద్యార్థులకు గాను 30 మంది మాత్రమే ఉండడం దారుణమన్నారు. వార్డెన్ పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. హాస్టల్‌లో పారిశుధ్యం లోపించి, ఆవరణలో పిచ్చిమొక్కలు ఉండడం వల్ల విషపురుగులు అధికంగా సంచరిస్తున్నాయని చెప్పారు. దీంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని వారు అన్నారు. మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థులు లేకున్నా పాఠశాల వద్దకు వెళ్లి వేలిముద్రలు తీసుకుని అక్రమాలకు పాల్పడుతున్నారని వాపోయారు. తెలిపారు. విధులకు సక్రమంగా హాజరుకాకుండా అక్రమాలకు పాల్పడుతున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సుమంత్, చంద్రశేఖర్, ప్రశాంత్, కిరణ్, షాహిద్, అబ్దుల్ పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎఆర్ కానిస్టేబుల్ పి. సురేష్‌కుమార్, సిద్ధవటం పిఎస్ హెడ్ కానిస్టేబుల్ కొండయ్య కుటుంబాలకు ఎస్‌పి అన్బురాజన్ ఆర్థిక సాయం చేశారు. మంగళవారం ఒకొక్క కుటుంబానికి రూ. 2.75 లక్షలను చెక్కు రూపంలో అందజేశారు. కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలు సుకున్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. కుటుంబాలకు పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బి.సెక్షన్ సూపరింటెండెంట్ వరలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, సభ్యులు ఓబుల్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

12న 'రూట' రాష్ట్ర ఉర్దూ కాన్ఫరెన్స్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) ఆధ్వర్యంలో ఈనెల 12న రూట రాష్ట్ర ఉర్దూ కాన్ఫరెన్స్ నగరంలోని షాహిదర్బార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు రూట వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హుదాయితుల్లా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ సయ్యద్ ఇక్బాల్ తెలిపారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అంజాద్ బాషకు కడప క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజాద్ బాష మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలల, కళాశాలల బలోపేతానికి, ఉర్దూ భాష ఉన్నతికి ఉర్దూ కాన్ఫరెన్స్‌లు దోహద పడుతాయని చెప్పారు. కార్యక్రమంలో రూట రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షులు షాహిదుల్లా, రాష్ట్ర ఉర్దూ లెక్చరర్స్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వసీవుల్లా బక్తియారి సాహెబ్, రాష్ట్ర డైరీ కమిటీ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీం సాహెబ్, కో చైర్మన్ సయ్యద్ సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి - కడప

కెఎల్‌ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వి. భానుప్రియ త్వరలో నిర్వహించబోయే ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల కెఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జెఎన్‌టియు ఎంపికల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈమె త్వరలో కొట్టాయంలో నిర్వహించే సౌజోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నారు. భానుప్రియ ఎంపికపై మున్సిపల్ డాక్టర్ ఎం. వి. రత్నమ్మ, అన్ని శాఖల విభాగాధిపతులు, సమాచార విద్యార్థినిలు, బోధన, బోధ నేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

అర్హులనే ఓటర్లుగా ఆమోదించాలి : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - కడప అర్బన్

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలలో ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి మాత్రమే అధికారులు ధరఖాస్తులను ఆమోదించాలని ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్‌టియు భవన్ లో మంగళవారం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియలో కొంతమంది అధికారులు ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనలు గాలికి వదిలేసి, అనర్హులైన వారికి కూడా ధృవీకరణ పత్రాలు జారీ చేయడం సమంజసం కాదన్నారు. ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన ఉపాధ్యాయులు, లెక్చరర్లు మంజూరైన పోస్టులలో పనిచేస్తూ, ఆరు సంవత్సరాలు పిఎఫ్ జమ చేసి ఉండాలని నిబంధన ఉందన్నారు. నిబంధనలు పట్టించుకోకుండా అధికారులు కౌంటర్ సంతకాలు చేయడం ప్రజాస్వామ్య విధానంలో మంచి పద్ధతి కాదన్నారు. నమోదు ప్రక్రియ ముగిసినందున అధికారులు ధరఖాస్తులను పరిశీలన చేసేటపుడు నిబంధనలు పాటించాలని కోరారు. తప్పుడు ధరఖాస్తులను ఆమోదించిన అధికారులపై రాష్ట్ర,కేంద్ర ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి నాయకులు బాలగంగిరెడ్డి, ఇలియాస్ బాషా, రమణారెడ్డి, బాలరాజు, గంగాధర్, భాస్కర్ జయరామయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి - కడప

కమిషనర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఆదేశాల మేరకు ప్రజలకు తడి చెత్త పొడి చెత్త గురించి మంగళవారం సచివాలయ సిబ్బంది వాలంటీర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 48 డివిజన్ కృపా కాలనీ నందు రామరాజు పల్లి సచివాలయం శానిటేషన్ సెక్రెటరీలు సి.నిర్మల, యస్.మస్తాన్, వాలంటీర్ పి.రవితేజ మరియు స్థానిక కృపా మినిస్ట్రీస్ ఆధ్యాత్మిక బోధకులు పి.మహేష్ పాల్గొని ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు తడి చెత్త పొడి చెత్త ను వేరు చేయు విధానానికి సంబంధించిన కరపత్రాలను స్థానిక ప్రజలు, విద్యార్థుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం పరిసరాలు, వ్యక్తి గత శుభ్రతపై కార్యక్రమంలో స్థానిక ప్రజలు పి. శాంతమ్మ, రోజా, శాంతి రాజు, లీలావతి, నందిని, అగస్టిన్, దేవి, నరసప్ప, ప్రదీప్, రమణమ్మ, విద్యార్థులు పాలొ గ్నారు. **పారిశుధ్యంపై అవగాహన..** ఆశా రేఖ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నెమలిదిన్నె నాగవేణి ఆధ్వర్యంలో మంగళవారం కడప ఆర్ట్స్ కళాశాలలో ఉదయం అక్కడికి వచ్చే వాకర్లకు, ప్రజలకు వినూత్న పద్ధతిలో విజిల్ వేస్తూ పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. తడి పొడి చెత్తల నిర్వహణ, ప్లాస్టిక్ నివారణకు తమ వంతు బాధ్యతలను గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆశ రేఖ ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లతోపాటు కేంద్రీయ విద్యాలయం విద్యార్థులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వాలంటీర్, స్థానికులు

విద్యార్థులకు రక్త పరీక్షలు

పోరుమామిళ్ల : రైట్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కృష శారద డిగ్రీ కళాశాలలో మంగళవారం దాదాపు 150 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యమ్రకానికి కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, రక్త పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసేందుకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్టే అని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో రైట్ హ్యాండ్ సొసైటీ డైరెక్టర్లు పురం ప్రసాద్, షేక్ నాయబ్ రసూల్, ఆర్గనైజేషన్ సభ్యులు అఖిల్, మణికంఠ, ల్యాబ్ టెక్నీషియన్ సుందరయ్య, మహేష్, అస్లాం పాల్గొన్నారు.

బాలికలకు వ్యాసరచన పోటీలు

కలసపాడు : మండలంలోని పెండ్లిమర్రి వద్దనున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని బాలికలకు మంగళవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు వెలికితీసేందుకు పోటీలు నిర్వహించామని తెలిపారు. తల్లిదండ్రులపై గౌరవం కలిగించేలా వ్యాసరచన, సామాజిక దృక్పథం ఉండేలా చిత్రలేఖనం పోటీలు నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గురుకులం ఉపాధ్యాయులు శ్యామల, సుధారాణి, షాహినా పాల్గొన్నారు.

శ్రీచౌడేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం

కడప అర్బన్ : రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కల్లూరు బాల ఎల్లారెడ్డి మంగళవారం శ్రీ చౌడేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. తన తండ్రి చిన్న ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై డిఎల్‌పిఒ విచారణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మండలంలోని గోపవరం పంచాయతీలో 2018-19 ఆర్థిక సంవత్సరానికి గానూ నిధులు దుర్వినియోగంపై అదే పంచాయతీకి చెందిన గౌస్‌ఖాన్ ఫిర్యాదు మేరకు డిఎల్‌పిఒ విజయభాస్కర్ విచారణ చేపట్టారు. మంగళవారం గోపవరం గ్రామ పంచాయతీకి ఫిర్యాదుదారుడు గౌస్ ఖాన్‌తోపాటు నిధులు దుర్వినియోగం ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ సర్పంచు దేవి ప్రసాద్‌రెడ్డిని పిలిపించి వేర్వేరుగా విచారించారు. అయితే ఆ ఏడాదికి నిధులు వాడడానికి సంబంధించిన రికార్డులు ఏమీ కార్యాలయంలో లేకపోవడంతో కేవలం విచారణ మాత్రమే చేశారు. వారం రోజుల లోపల ఆ నిధులకు సంబంధించిన రికార్డులను అందజేస్తానని మాజీ సర్పంచు పేర్కొన్నారు. ఈ విచారణకు సంబంధించి ముద్దనూరు పంచాయతీ కార్యదర్శి గురుమోహన్, కల్లూరు గ్రామపంచాయతీ కార్యదర్శి పుల్లారెడ్డి డిఎల్‌పిఒకు సహాయకులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఉపేంద్రారెడ్డి, ఇఒపిఆర్‌డి మహేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


విచారిస్తున్న డిఎల్‌పిఒ విజయభాస్కర్

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పట్టణ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు వేగంగా చేయాలని సూచించారు. పాత కూరగాయల మార్కెట్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, కంపోస్ట్ యార్డ్‌లో జరుగుతున్న పనులను మనోహర్‌రెడ్డి, కమిషనర్ నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు కాంట్రాక్టర్‌తో మాట్లాడుతూ పనుల్లో వేగం పెంచాలన్నారు. సమయానికి వాటిని పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, అధికారులు, కౌన్సిలర్ కోడి రమణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్

ప్రకృతి వ్యవసాయం.. లాభదాయకం

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రకృతిలో లభించే సహజమైన ఎరువులతో వ్యవసాయం చేస్తే లాభదాయకమని ప్రకృతి వ్యవసాయం యూనిట్ ఇన్‌ఛార్జి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని మంగ పట్నం గ్రామంలో మంగళ వారం రైతు వెంకటరామిరెడ్డికి చెందిన 3 సెంట్లలో సూర్య మండల్ మోడల్ వేసి 11 రకాల కూరగాయల విత్తనాలను విత్తనశుద్ధి చేసి చల్లినట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తే ఖర్చు తక్కువతో ఎక్కువ దిగుబడులు పొందవచ్చన్నారు. రసాయన ఎరువుల వాడకంతో భూమి నిస్సారమవుతుందని సూచించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది రామసుధ, రామాంజనమ్మ పాల్గొన్నారు.


ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలిస్తున్న సిబ్బంది

వేముల : మండలంలోని చాగలేరు యూనిట్‌లో దుగ్గన్నగారిపల్లి గ్రామంలో ఎం.చెన్నారెడ్డి, యోగనందరెడ్డి, కొత్తపల్లి గ్రామంలో మలిరెడ్డి, గొందిపల్లెలో రాఘవరెడ్డి అనే రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించే శనగలను అధికారులు బీజామృతంతో విత్తనశుద్ధి చేయించారు. విత్తడం, అంతరపంటలు, రక్షక పంటలు, ఎరపంటలు వేసుకోవడం.. అలాగే పూర్తిగా రసాయన రహిత పద్ధతిలో పండించడం వల్ల టిటిడి వారు మార్కెట్ రేటు కంటే 10 శాతం అధిక ధర పెట్టి తీసుకుంటారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారులు ఎం. రామంజులు, సి.వెంకటేష్, ఉమాదేవి, బ్రమరాంబ పాల్గొన్నారు.


శనగ విత్తనశుద్ధిలో అధికారులు

ప్రణాళికతో ముందుకెళ్లాలి : కమిషనర్

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఉద్యోగులు ప్రణాళికాబద్ధంగా పని చేస్తూ అక్రమ కట్టడాలను నియంత్రిస్తే పట్టణ అభివృద్ధికి తోడ్పడుతుందని పులివెందుల పురపాలక కమిషనర్ వివి నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పట్టణ ప్రణాళిక విభాగం చాలా కీలకమైన విభాగమని పేర్కొన్నారు. అనంతరం టిపిఒ అజయ్‌కుమార్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రణాళిక విభాగం ఆవశ్యకతను వివరించారు. అనంతరం కమిషనర్ సచి వాలయం ప్లానింగ్ సెక్రెటరీ లతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.



కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

తక్కువ వడ్డీతో రుణాలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

తమ బ్యాంక్ గృహ, వాహన, విద్య వంటి రుణాలను తక్కువ వడ్డీతో ఇస్తుందని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ కల్యాణ్‌కుమార్ పేర్కొన్నారు. ఆ మేరకు ఎపిజిబి సిబ్బంది మంగళవారం నగర పంచాయతీ పరిధిలోని ముద్దనూరు రోడ్డు నుంచి 4 రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. రీజినల్ మేనేజర్ శ్రీదేవి ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తక్కువ వడ్డీతో ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ చిరంజీవి, చిలమకూరు, ఉరుటూరు, కమలాపురం-1,2, ముద్దనూరు, పెద్ద చెప్పలి మేనేజర్లు కష్ణకుమార్, మారుతీ ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు, హేమకుమార్, నాగరాజు, కిషోర్ పాల్గొన్నారు.


పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎపిజిబి సిబ్బంది

టిడ్కో ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేసేలా నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ గిరీష్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ విసి హాల్‌లో టిడ్కో ఇళ్ల నిర్మాణం పురోగతి, వసతుల కల్పన అభివృద్ధి పనులపై మున్సిపల్ కమిషనర్లతో పాటు కాంట్రాక్ట ర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల కాలనీల్లో మౌలిక వసతులు యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. మదనపల్లి టిడ్కోలో ఎంతమంది లబ్ధిదారులు, ఎన్ని పూర్తి అయ్యాయి, ఇంకా ఎన్ని పూర్తి చేయాలి వంటి వివరాలను మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వచ్చే సోమవారంలోగా పనులన్నీ ప్రారంభించాలని చెప్పారు.

పేదల అభ్యున్నతే వైసిపి ధ్యేయం : ఎంపీ

ప్రజాశక్తి - చక్రాయపేట

పేదల అభ్యున్నతే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు మండలంలోని సురభి పంచాయతీలోని కోమిటి రెడ్డిపల్లె, దళితవాడ, బండయ్యగారిపల్లె గ్రామాల్లో మంగళవారం ఆయన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నవరత్న పథకాల్లో అర్హులైన ప్రతి ఇంటికి పెన్షన్, ఇల్లు అందిస్తామన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి శివప్రసాద్‌రెడ్డి ఎంపిపి మాధవి బాలకృష్ణ, పులివెందుల ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ రాజా సింహ నరేంద్ర, అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.


సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

ఎర్రగుంట్ల : అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అధికారులకు సూచించారు. నగర పంచాయితీ పరిధిలోని ప్రకాష్ నగర్‌లో మంగళవారం స్థానిక కౌన్సిలర్ ప్రశాంత్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పలువురు చిన్నపాటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగా వాటిని పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ జగన్నాథ్, సచివాలయం సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఎవరి ప్రమేయం లేకుండానే వైసిపి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గోపవరం పంచాయతీ ఇందిరా నగర్, రాజీవ్‌నగర్‌లో మంగళవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం, హెల్త్ సెంటర్లను ఎమ్మెల్యే సందర్శించారు. గ్రామంలోని ప్రతి ఇళ్లు తిరుగుతూ వారికి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి తనపట్ల ప్రజలు ఎనలేని అభిమానాన్ని చూపుతూ వస్తున్నారని పేర్కొన్నారు. తాను అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజలకు అండగా నిలుస్తానన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనతి కాలంలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేద ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి ప్రతి అక్కాచెల్లెమ్మలకు భరోసా కల్పించేలా పథకాలను ప్రవేశ పెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సానబోయిన శేఖర్, గోపవరం సర్పంచు మోషే, ఉపసర్పంచ్ బీరం రాఘవేంద్రారెడ్డి, వైస్ ఎంపిపి దస్తగిరిరెడ్డి, ఎంపిటిసిలు బూసం రవీంద్రనాథ్, మహేశ్వరరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్ బాషా పాల్గొన్నారు.

15న కొత్త మార్కెట్‌కు భూమిపూజ

ఈ నెల 15న చేపట్టనున్న నూతన మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ, నిర్మాణ పనులను ప్రారంభించనున్నారు. ఆ మేరకు మంగళవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారురెడ్డి, కౌన్సిలర్లు సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. కార్యక్రమానికి వైసిపి ముఖ్య నాయకులు హాజరవుతున్న నేపథ్యంలో శివాలయం సెంటర్‌లో ఉన్న తోపుడు బండి, పూలు, పండ్లు అమ్ముకునే వారిని ఎమ్మెల్యే ఆహ్వానించారు. కార్యక్రమంలో 10 వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, 32 వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, 11వ వార్డు ఇన్‌ఛార్జి కసిరెడ్డి మహేష్‌రెడ్డి, 25వ వార్డు నూరి, తొమ్మిదవ వార్డు సత్యం, 14వ వార్డు జిలాని, 35వ వార్డు పిట్ట బాలాజీ, 30వ వార్డు మీగడ చంద్ర, 23వ వార్డు ఖలీల్, 24వ వార్డు కమల్‌బాషా, కో-ఆప్షన్ మెంబర్ మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు.


పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

అప్పగించిన బాధ్యతలకు కట్టుబడి ఉంటాం


భూపేష్‌రెడ్డితో నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పార్టీని నమ్ముకుని ఉన్నందుకు మీరిచ్చిన బాధ్యతలకు కట్టుబడి ఉంటామని నూతనంగా పదవులు చేపట్టిన తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం వారు ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి పొన్నతోట మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా తెలుగు రైతు కమిటీలో నూతనంగా మన నియోజకవర్గంలోని పెద్దముడియం మండలం పెద్దపసుపులకు చెందిన కె.పుల్లారెడ్డిని, జమ్మలమడుగు మండలం నర్సోజికొట్టాలకు చెందిన ఎం.గురుభాస్కర్‌ను కార్య నిర్వాహక కార్యదర్శిగాను, అధికార ప్రతినిధులుగా జమ్మలమడుగు మండలంలోని గూడెంచెరువుకు చెందిన టి.రమణయ్య, పాటికి చెందిన ఎం.రామస్వామిని, మీడియా కో-ఆర్డినేటర్‌గా కొత్తరోడ్డుకు చెందిన జి.చౌడయ్యను నియమించారన్నారు. పదవులు అనుకోకుండా రైతు సమస్యలను ఇన్‌ఛార్జి దృష్టికి తెస్తే వాటికి పరిష్కారం చూపడమా లేక వాటిపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమో జరుగుతుందన్నారు. అనంతరం ఎంపికైన వారు భూపేష్‌రెడ్డికి, జిల్లా నేతలకు, పార్టీ అధిష్టానానికి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, గూడెంచెరువు అంజి, అనంతయ్య, ఈశ్వర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత మహిళలకు భూములివ్వాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

జిల్లాలో అర్హులైన దళిత మహిళలకు ప్రభుత్వం అసైన్‌మెంట్ కమిటీ ద్వారా మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని ఎపి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ కోరారు. మండలంలోని కొర్రపాడు గ్రామాన్ని మంగళవారం ఆయన రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ జిల్లాలోని మండలాల వారీగా ఆయా గ్రామాల్లో ప్రభుత్వ భూమి ఎంత ఉందో తక్షణమే అధికారులు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ప్రభుత్వ భూములను అగ్రవర్ణాల భూస్వాములు ప్రభుత్వ అనుమతి లేకుండా దౌర్జన్యంగా సాగు చేస్తున్నారన్నారని ఆరోపించారు. అలాంటి భూములను ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని, భూమిలేని నిరుపేద దళిత మహిళలకు పంపిణీ చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో దళితులకు శ్మశానం కోసం ఒక ఎకరా భూమిని కేటాయించాలన్నారు. ప్రభుత్వ భూములు లేనిపక్షంలో కొనుగోలు చేసి శ్మశాన స్థలాలను కేటాయించాలన్నారు. అసైన్డ్ భూములలో అగ్రవర్ణాలు దౌర్జన్యంగా భూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేయాలని కోరారు.


మాట్లాడుతున్న దండు వీరయ్య

విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్

ప్రజాశక్తి - వేంపల్లె

ఉరుములు, మెరుపులు సమయంలో పిడుగులు పడే అవకాశం ఉందని హెల్త్ ఎడ్యుకేటర్ షఫిఉన్నీషా తెలిపారు. ఆ సమయంలో జాగ్రత్తగా ఉండాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె వ్యాధులు, పిడుగులుపై వివరించారు. పిడుగులు పడి ప్రతి ఏడాది 2400 మంది చనిపోతున్నారని, 2లక్షల మంది గాయ పడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి సెకనుకు వంద పిడుగులు పడుతాయని తెలి పారు. పిడుగులు పడే సమయంలో ల్యాండ్ ఫోన్‌లో మాట్లాడ కూడదన్నారు. అంతకు ముందు స్వచ్ఛ్ భారత్‌లో భాగంగా ఎన్‌సిసి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణంలో ఉన్న చెత్తను తొలగించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్‌సిసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సాగులో అధికారుల సూచనలు ముఖ్యం

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని రాజులగురువాయపల్లె గ్రామంలో రబీలో సాగుచేసిన శనగ, మినుము పంటలను మంగళవారం వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ శనగ పంటలో పచ్చపురుగు నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. పచ్చపురుగు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మినుము పంటలో మొజాయిస్ వైరస్ సోకిన మొక్కలను పీకేసి కాల్చాలన్నారు. లేదా గుంతలో పూడ్చాలన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని పంటల సాగు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రైతు శివరామిరెడ్డి పాల్గొన్నారు.

నలుగురిపై కోర్టు ధిక్కరణ కేసులు

- జమ్మలమడుగు ఆర్‌డిఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణంలోని వాజ్‌పేయి నగర్‌లో నివసిస్తున్న కాలనీవాసులు హైకోర్టు ఆదేశాల మేరకు ఖాళీ చేయాలని, కోర్టు ఆదేశాలను ఎవ్వరూ ధిక్కరించరాదని కోరినా లెక్కచేయకపోవడంతో నలుగురిపై కేసులు నమోదు చేశామని ఆర్‌డిఒ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. 2015 నుంచి ఆ భూమి తమదేనని పట్టాదారుడు హైకోర్టును ఆశ్రయించారన్నారు. హైకోర్టులో వాదోపవాదాలు జరిగిన అనంతరం హక్కుదారుడికి ఆ భూమిని అప్పగించాలని ఆప్రాంత ప్రజలను ఖాళీ చేయించాలని హైకోర్టు ఆదేశాల జారీ చేసిందన్నారు. 6 నెలల క్రితం కూడా కాలనీవాసులతో ప్రజాప్రతినిదులతో హైకోర్టు ఆదేశాల గురించి వివరించామన్నారు. ఆ ప్రాంత వాసులను ఖాళీ చేయాలని చెప్పామన్నారు. హైకోర్టు ఆదేశాలకు ఎవ్వరూ అతీతులు కాదన్నారు. ఇప్పటికైనా ఆ ప్రాంత వాసులు కోర్టు నిర్ణయాన్ని గౌరవించి ఖాళీ చేస్తే వారికే మంచిదన్నారు. వాజ్‌పేయి నగర వాసులను ఖాళీ చేయించే ప్రక్రియలో అడ్డువస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

సకాలంలో అందని బియ్యం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రెండు మూడు నెలలుగా రేషన్ బియ్యం వాహనం సక్రమంగా రావడంలేదని, షాపునకు వెళ్లి క్యూలో నిలుచుకొని తెచ్చుకోవాల్సి వస్తోందని స్థానిక ఐదో వార్డు ప్రజలు కౌన్సిలర్ల దృష్టికి తెచ్చారు. ఐదో వార్డులో రెండోరోజు మంగళవారం కౌన్సిలర్ వంగనూరు మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గుడ్ మార్నింగ్ జగనన్న బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు రేషన్ బియ్యంపై అధికారులకు ఫోన్ చేసి వాకబు చేశారు. తహశీల్దార్ దృష్టికి తీసుకెళతామని వారు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, కౌన్సిలర్లు వైఎస్ మహమూద్ మునీర్, రాజుపాలెం మాజీ ఎంపిటిసి భాస్కర్, స్థానిక వైసిపి నాయకులు, ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.


ప్రజలతో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్

అర్బన్ ఎస్ఐని కలసిన వైసిపి విద్యార్థి నాయకులు

పులివెందుల రూరల్ : పులివెందల అర్బన్ ఎస్ఐ హుస్సేన్‌ను మంగళవారం వైసిపి విద్యార్థి విభాగం నాయకులు పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నాయకులు జశ్వంత్‌రెడ్డి, మహిధర్, చిన్నోడు, తేజ, యోహాన్, అనీఫ్ పాల్గొన్నారు.

దోమల నియంత్రణ అందరి బాధ్యత

ప్రజాశక్తి - వేముల

దోమల నివారణ మనందరి బాధ్యత అని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్ధయ్య పేర్కొన్నారు. వేముల పిహెచ్‌సి పరిధిలోని అమ్మయ్యగారిపల్లెలో మంగళవారం ఆయన ఆధ్వర్యంలో దోమల నివారణకు ద్రావణాన్ని పిచికారి చేయించార. ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహిం చారు. నిల్వ ఉన్న నీటిలో, నీటి తొట్టెలలో అబేట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. మలేరియా. డెంగీ వ్యాధుల అవగాహనా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్ధయ్య మాట్లడుతూ వర్షాలు పడుతున్నందున నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జ్వరాలు వస్తే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. డెంగీ లక్షణాలు కనబడితే పులివెందుల ఏరియా ఆస్పత్రిలో రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిద్ధయ్య సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సర్వేశ్వర, ఆరోగ్య కార్యకర్త గోపాల నాయక్, ఆశా కార్యకర్తలు శశికళ, సుశీల పాల్గొన్నారు.


నీటి గుంతలో ద్రావణాన్ని వేస్తున్న వైద్య సిబ్బంది

ఆదమరిస్తే.. తప్పదు ప్రమాదం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలకు వెళ్లే మార్గంలో ఉన్న వంతెన వద్ద ఆదమరిస్తే ప్రమాదం తప్పదు మరి. ఈ వంతెనకు ఇరువైపులా జాలరీలు ఒకప్పుడు ఉండేవి. కొన్ని నెలలు క్రితం భారీ వర్షాలు పడడంతో నీటి ఉధృతికి అవి కొట్టుకుపోయాయి. అప్పటినుంచి ఇప్పటివరకు ఆ వంతెను మళ్లీ నిర్మించాలనే ఆలోచన అధికారులు రాలేదేమో మరి. కానీ అటు వైపు వెళుతున్న విద్యార్థులు, ప్రజలు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళ ఈ రోడ్డుపై వెళ్లాలంటే ద్విచక్ర వాహనాలు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. ఇక్కడ వీధిలైట్లు కూడా లేవు. వంతెన మీద ఏదైనా వాహనం ఎదురు వచ్చినా, ముందుకెళ్లాలన్నా అదుపు తప్పితే ప్రమాదం జరుగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


వంతెనపై వెళుతున్న ప్రజలు, వాహనదారులు